## కందేపికి గవర్నర్ ప్రశంస



గవర్నర్ తమిళిసైతో బాల సాహితీవేత్త డాక్టర్ కందేపి రాణీప్రసాద్

సిరిసిల్ల టౌన్, జనవరి 2: సిరిసిల్లకు చెందిన ప్రముఖ బాలసాహితీవేత్త, ప్రభుత్వ విశిష్ట మహిళా అవార్డు గ్రహీత డాక్టర్ కందేపి రాణీప్రసాద్ మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె రాసిన 'డాక్టర్ చెప్పిన కథలు' పుస్తకాన్ని పరిశీలించిన గవర్నర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. సైన్స్ కథలపై తాను రాసిన పుస్తకాలను గతంలో నాటి రాష్ట్రపతి అబ్దుల్‌కలాం అభినందించినట్లు రాణీప్రసాద్ పేర్కొన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణ చౌక్, జనవరి 2:జిల్లాలో ఈ చలానా పెండింగ్ ఉన్న వాహనదారులు ప్రభుత్వం ప్రకటించిన రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ అఖిల్ మహజన్ మంగళవారం ప్రకటన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 10 వరకు https// echallan. tspolice. gov. in/ publicviews/అనే వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలతో డబ్బులు చెల్లించాలని సూచించారు.

## పెట్రోల్‌కు కొరత లేదు

కలెక్టరేట్, జనవరి 2: జిల్లాలో పెట్రోల్‌కు కొరత లేదని జిల్లా పౌరసఫరాల అధికారి జితేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు ఆందోళన పడి ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని బంకుల్లో పెట్రోల్ లోడ్ అవుతుందని చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లారీ డ్రైవర్లు, ఆయిల్ ట్యాంక్ డ్రైవర్లు సమ్మె విరమించారని వెల్లడించారు.

## పరామర్శ

ముస్తాబాద్, జనవరి 2: మద్దికుంటలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఎంపీపీ జనగామ శరత్‌రావు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. ఇక్కడ ఉప సర్పంచ్ భూమయ్య, పరశురాములు, సునీల్, కనకరాజు, వెంకట్‌గౌడ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

CHANGE OF NAME

★I, VANCHA MAHENDER, S/o. Vancha Raji Reddy, R/o. 1-69, Deshrajpally, Ramadugu, Karimnagar, TS, Changed My Name as VANCHA MAHENDER REDDY, S/o. Vancha Raji Reddy.
NT-319315

★I, KOMMU CHANDRAIAH, S/o. Kommu Lingaiah, R/o. 5-97, Mallareddipet, Rajanna Sircilla, TS. Changed My Name as KOMMU CHANDRAM, S/o. Kommu Lingaiah.
NT-319315

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

# రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- స్వయం ఉపాధికి సరికొత్త పథకాలతో బ్యాంకు రుణాలు
- రూ.9.24 లక్షలతో కారుకు బ్యాంకు రుణం మంజూరు
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి



లబ్ధిదారుడికి కారు తాళాలు అందిస్తున్న కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, జనవరి 2: కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా స్వయం ఉపాధికి అందిస్తున్న రుణాలను యువత సద్వినియోగం చేసుకోవాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండూరి హాజరై సముద్రలింగాపూర్‌కు చెందిన సుదమాల మహేందర్‌కు గంభీరావుపేట సహకార బ్యాంకు రుణంతో రూ.9లక్షల24 వేలతో మంజూరైన (స్విఫ్ట్) కారును అందజేశారు. స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారికి సూచించారు. కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకు ద్వారా విద్య, గృహ, పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, చిన్న తరహా పరిశ్రమలతో పాటు వాహనాలకు రుణాల అందిస్తున్నామని కొండూరి పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు మోతె రాజిరెడ్డి, నర్మాల సర్పంచ్ ఎడబోయిన రాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎర్ర రామానుజగౌడ్, సీఈవో సందుపట్ల రాజిరెడ్డి, సలహాదారు పురం సత్యంరావు, నేతలు కమ్మరి రాజారాం, ధ్యానబోయిన రాజేందర్, స్వామి, నర్సింగారావు, దేవేందర్ ఉన్నారు.

### గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటి పథకాలకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సూచించారు. మండలంలోని లింగన్నపేట, కొత్తపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన సభలను కొండూరి సందర్శించారు.

### ఎన్నికల హామీలను అమలు చేయాలి

సిరిసిల్ల టౌన్, జనవరి 2: రాష్ట్రం ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలుచేయాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 34వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని కౌన్సిలర్ దార్ల కీర్తనతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 6లోపు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోని వారు తదనంతరం మున్సిపల్ కార్యాలయంలోనూ దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. రేషన్‌కార్డుకు సంబంధించిన దరఖాస్తులు తెల్లకాగితంపై రాసి సంబంధిత ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలన్నారు. 37వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కౌన్సిలర్ మాధవి ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం

- అర్హులందరూ ప్రతి పథకానికీ దరఖాస్తు చేసుకోవాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ: 14వ వార్డులో దరఖాస్తు తీసుకుంటున్న విప్ ఆది శ్రీనివాస్, చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్

వేములవాడ/కోనరావుపేట, డిసెంబర్ 2: ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని, అర్హులందరూ ప్రతి పథకానికీ దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలోని 14వ వార్డు, కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో నిర్వహించిన ప్రజా పాలనకు హాజరై, దరఖాస్తులు స్వీకరించారు. సంక్షేమ పథకాలు అన్నివర్గాల ప్రజలకు అందే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ అన్వేశ్, కౌన్సిలర్ బింగి మహేశ్, ఉన్నారు.

### విప్‌కు రాములోరి అక్షింతలు..

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు అయోధ్య రామయ్య నుంచి వచ్చి అక్షింతలు, ఆలయ ఆహ్వానపత్రం, రామాలయ పటాన్ని వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో ట్రస్టు సభ్యులు మంగళవారం అందజేశారు. ఇక్కడ నాయకులు ఉన్నారు.

# కొనసాగుతున్న 'ప్రజాపాలన'



సిరిసిల్ల రూరల్: కస్బె కట్కూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

చందుర్తి/ రుద్రంగి/ వీర్నపలి/ సిరిసిల్ల రూరల్/ ఇల్లంతకుంట/ ముస్తాబాద్, జనవరి 2: మద్దికుంట, మోహినికుంటలో తహసీల్దార్ గణేశ్, కొండాపూర్, రామలక్ష్మణులపల్లెలో ఎంపీడీవో రమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, మద్దికుంట సర్పంచ్ భాగ్యశ్రీ, ఉప సర్పంచ్ భూమయ్య పాల్గొన్నారు. మోహినికుంటలో సర్పంచ్ వనజ, ఉప సర్పంచ్ సంధ్య, కొండాపూర్‌లో లక్ష్మి, రామలక్ష్మణులపల్లెలో దమ్మ రవీందర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట మండలం వంతడుపుల, రహీంఖాన్ పేట, గుడెప్పల్లిలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్ , తహసీల్దార్ జావిద్ అక్బర్, ఎంపీడీవో మీర్జా, సర్పంచులు వెంకటర్‌రెడ్డి, మాల్లారెడ్డి, పరశురాం, కార్యదర్శులు సంధ్య, అరుణ, పీఆర్ ఏఈ అజారుద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేశ్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్, ఇందిరానగర్, జిల్లెల్ల, లక్ష్మీపూర్‌లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కస్బెకట్కూర్‌లో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి మండలంలోని రంగంపేట, వన్‌పల్లి, శాంతినగర్, సీతారాంనాయక్‌తండాలో గ్రామస్తుల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీడీవో నరేశ్‌కుమార్, నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, సర్పంచులు మల్లేశం, లింగం, రవినాయక్, లత తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి మండలం ఎన్గల్, కిష్టంపేట, సనుగులలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో ప్రదీప్, జడ్పీటీసీ కుమార్ దరఖాస్తులు స్వీకరించారు. రుద్రంగి మండలం మానాలలో 617దరఖాస్తులు స్వీకరించారు. వైస్ ఎంపీపీ భూమయ్య, పీఏసీఎస్ చైర్మన్ చిన్నారెడ్డి, సర్పంచ్ మానస, ఎంపీడీవో శంకర్, ఎంపీవో సుధాకర్ పాల్గొన్నారు.

# శివకుమార్‌కు కన్నీటి వీడ్కోలు

- అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు
- కన్నీటి పర్యంతమైన తల్లిదండ్రులు



శివకుమార్ భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జైపూర్ 6వ బెటాలియన్ సీనియర్ కమాండెంట్

బోయినపల్లి, జనవరి 2: సీఐఎస్ఎఫ్ పోలీస్ కానిస్టేబుల్ చాడ శివకుమార్ అంత్యక్రియలు మంగళవారం వందలాదిగా తరలివచ్చిన గ్రామస్తుల అశ్రునయనాల మధ్య ముగిశాయి. రాజస్థాన్‌లోని డిలోలీ 16వ బెటాలియన్‌లో డాక్యుమెంటరీ సెక్యూరిటీగా పనిచేస్తున్న శివకుమార్ గత నెల 16న ప్రమాదవశత్తూ గాయపడి కోమాలోకి వెళ్లాడు. దవాఖానకు తీసుకెళ్లగా పరిస్థితి విరమించి సోమవారం మరణించాడు. మంగళవారం భౌతికకాయాన్ని ప్రత్యేక వాహనంలో జగ్గారావుపల్లికి తీసుకువచ్చారు. అందరితో కలివిడిగా ఉండే శివకుమార్ కడసారి చూపు కోసం వందలాది మంది తరలివచ్చారు. కోటి ఆశలతో ఉద్యోగంలో చేరిన కొడుకు విగతజీవిగా ఇంటికి చేరడంతో తల్లిదండ్రులు గోపాల్‌రెడ్డి, భాగ్యమ్మ గుండెలవిసేలా రోదించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తహసీల్దార్ పుష్పలత పూలమాలవేసి నివాళులర్పించారు. పోలీసుల గౌరవ మర్యాదలతో అంత్యక్రియలు పూర్తిచేశారు. జైపూర్ 6వ బెటాలియన్ సీనియర్ కమాండెంట్ నితీశ్‌కుమార్, కమాండెంట్ ఆశిశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ రామచంద్ర, ఎస్ఐ మహేందర్ హాజరయ్యారు.

### 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

బోయినపల్లి, జనవరి 2: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం ఆయన స్తంభంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులు, రికార్డులను పరిశీలించారు. పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టిసారించాలని చెప్పారు. ఆయన వెంట హెచ్ఎం అల్తాఫ్ అహ్మద్, ఉపాధ్యాయులు ఉన్నారు.

### విద్యార్థులకు వైద్య పరీక్షలు

వేములవాడ, జనవరి 2: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు ఆర్‌బీఎస్‌కే వైద్యులు లహరిక, పావని మంగళవారం పలు రకాల వైద్య పరీక్షలు చేశారు. అవసరం ఉన్న వారికి రక్త పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. విద్యార్థినులకు తీసుకోవాల్సిన ఆహారం, పరిశుభ్రతపై వివరించారు. ఇక్కడ అధ్యాపకుడు అంజయ్య, ఫార్మసిస్ట్ ఎండీ గౌస్ ఉన్నారు.

### గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం

ఇల్లంతకుంట, జనవరి 2 : పెద్దలింగాపూర్‌లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సర్పంచ్ గొడిసెల జితేందర్‌గౌడ్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఐ దాస సుధాకర్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చల్ల నారాయణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### గ్రామాలకు అయోధ్య రాముడి అక్షింతలు

వీర్నపల్లి, జనవరి 2: అయోధ్య నుంచి వచ్చిన రాముడి పూజిత అక్షింతల శోభాయాత్ర మంగళవారం భూక్యాతండా, బావుసింగ్‌తండాలో ఘనంగా నిర్వహించారు. వీర్నపల్లి హనుమాన్ ఆలయం వద్ద అక్షింత కలశాలకు పూరోహితులు పూజలు చేశారు. అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

# 'జలశక్తి అభియాన్' పనులను కేంద్ర బృందానికి చూపించాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- జలశక్తి పనులపై అధికారులతో సమీక్ష



కలెక్టరేట్: మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, జనవరి 2: 'జలశక్తి అభియాన్' కింద జిల్లాలో చేపట్టిన పనులను కేంద్ర బృంద సభ్యులకు చూపించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. 'జలశక్తి అభియాన్' కింద జిల్లాలో నీటి సంరక్షణలో భాగంగా చేపట్టిన పనుల పరిశీలనకు కేంద్ర బృందం ఈ నెల 4,5 తేదీల్లో రానున్న దృష్ట్యా మంగళవారం కలెక్టరేట్‌లో జలశక్తి అభియాన్ పనులు, కేంద్ర బృంద సభ్యుల టూర్‌పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర బృందం క్షేత్ర పర్యటనను పకడ్బందీగా ప్లాన్ చేయాలన్నారు. బెస్ట్ వర్క్‌ను సందర్శన చేసేలా చూస్తూ, ఆ పనుల ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యానాయక్, జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, డీఆర్‌డీవో నక్క శ్రీనివాస్, ఫారెస్ట్, మిషన్ భగీరథ, మున్సిపల్, భూగర్భజల, మేజర్, మైనర్ నీటి పారుదల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కలెక్టర్ అనురాగ్ జయంతికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమి, జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, ఆర్డీవోలు ఆనంద్‌కుమార్, మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగయ్య, డీఆర్‌డీవో శ్రీనివాస్, జిల్లా ఆడిట్ అధికారి స్వప్న, సీపీవో శ్రీనివాసచారి, డీపీఆర్‌వో మామిండ్ల దశరథం, జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్, డీసీవో బుద్ధనాయుడు, లేబర్ అధికారి రఫీ, వ్యవసాయ అధికారి భాస్కర్, బీసీ అభివృద్ధి అధికారి మోహన్, ఉపాధి కల్పన అధికారి రాఘవేంద్ర, డీడబ్ల్యూవో లక్ష్మీరాజం, పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, మైనార్టీ శాఖ ఓఎస్‌డీ సర్వర్‌మియా, కలెక్టరేట్ పరిపాలనాధికారి రాంరెడ్డి మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. డోర్స్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. కలెక్టర్ అనురాగ్ జయంతి ముఖ్య అతిథిగా హాజరై అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, గౌతమితో కలిసి కేక్ కట్ చేశారు. కొత్త సంవత్సరంలో మరింత ఉత్సాహంతో పని చేసి ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి గడపకూ చేరేలా చూడాలని అధికారులకు సూచించారు.

### ప్రజలకు ఇబ్బందుల తలెత్తవద్దు

ఎల్లారెడ్డిపేట, జనవరి 2: ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దని కలెక్టర్ అనురాగ్‌జయంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం వెంకటాపూర్‌లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అక్కడికి వచ్చిన ప్రజలను సమస్యలపై ఆరాతీశారు. పోతిరెడ్డిపల్లి, దుమాల, హరిదాస్‌నగర్‌లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ డీపీవో రవీందర్, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మామిండ్ల తిరుపతిబాబు, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సర్పంచులు కోల అంజమ్మ, కదిరె రజిత, లక్ష్మణ్‌రావు, తెడ్డు అమృత, ఎంపీటీసీ ఉప్పుల మల్లేశం, ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ రామచంద్రం తదితరులు ఉన్నారు.

# మాఘ అమావాస్య జాతరను ఘనంగా నిర్వహించాలి

- ప్రభుత్వ విప్, వేఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మామిడిపల్లిలో సమన్వయ సమావేశం



మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్, పక్కన జడ్పీ చైర్‌పర్సన్

కోనరావుపేట, జనవరి 2: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయ ఆవరణలో ఫిబ్రవరి 9న జరిగే మాఘ అమావాస్య జాతరను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మామిడిపల్లి ఆలయ ఆవరణలో జాతర ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించగా, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణతో కలిసి ఆయన హాజరయ్యారు. ముందుగా ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికలో భక్తులకు కల్పించే సౌకర్యాలు, ఏర్పాట్లపై సమీక్షించారు. సుమారు 20వేల నుంచి 30వేల వరకు భక్తులు రానున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక్కడ తహసీల్దార్ విజయ్ ప్రకాశ్‌రావు, ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, ఎంపీడీవో రామకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ శ్రీరాములు, ఆలయ ఇన్‌చార్జి నరేందర్, జూనియర్ అసిస్టెంట్ కమలాకర్, అర్చకులు కృష్ణ, లక్ష్మణ్ ఉన్నారు.

# నేటి నుంచి శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

సిరిసిల్ల రూరల్, జనవరి 2: తంగళ్లపల్లిలోని స్వయంభూ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మినీ యాదాద్రిగా పిలువబడే ఈ ఆలయాన్ని రూ.50 లక్షలతో అధ్యాత్మిక క్షేత్రంగా నిర్మించారు. ఈ నెల 3నుంచి 6 వరకు ప్రతిష్ఠాపన మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగునున్నాయి. మయూరగిరి పీఠాధిపతులు, వాస్తు ఆగమన శాస్త్ర పండితులు శ్రీమాన్ శ్రీ నమిలికొండ రమణాచార్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. 3న స్వామివారి నూతన విగ్రహాల ఊరేగింపు, 4 నుంచి శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం, గోపూజ, 5న శాంతి పాఠం, 6న తోరణ పూజ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన జరుగుతుందని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు వెల్లడించారు.

# కల్లు పోసి.. సారె పెట్టి..

- బద్ది పోచమ్మకు ఘనంగా బోనాలు

బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలో బారులు తీరిన భక్తులు



వేములవాడ రాజన్నను దర్శించుకున్న తర్వాత బద్ది పోచమ్మ అమ్మవారికి మంగళవారం భక్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. అమ్మవారికి కల్లు పోసి.. సారె పెట్టి.. మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంట.. పిల్లాపాపలతో సల్లంగ సూడు తల్లీ.. అంటూ అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూలో బారులు తీరగా, ఇబ్బందులు కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

– వేములవాడ టౌన్, జనవరి 2

## పింఛన్ కోసం పోతున్న బిడ్డా..



'ఎవలో సార్లు వచ్చిన్రట.. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు పోతున్న బిడ్డా, నాకు ఇంతకు ముందు రూ. రెండు వేలు అత్తుండే.. పింఛన్ పెరిగిందట కదా'.. అంటూ చేతిలో కర్ర పట్టుకుని అర కిలోమీటర్ దూరం ఆయాసంగా వెళ్తూ వెంకటాపూర్‌కు చెందిన మేడిశెట్టి మల్లవ్వ తన సమస్యను చెప్పుకున్నది. ఇది వరకే పెన్షన్ వస్తున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదంటూ ప్రభుత్వం చెప్పినప్పటికీ అధికారులు వృద్ధులు, దివ్యాంగులకు సరైన సమాచారం ఇవ్వక పోవడంతో పలు అవస్థలతో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకునేందుకు వెళ్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాత పింఛన్‌దారులు ఇబ్బంది పడకుండా సరైన సమాచారం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

– ఎల్లారెడ్డిపేట, జనవరి 2

## రాజన్న ఆలయానికి అదనపు భద్రత

- జాతరల సందర్భంగా 11మంది కేటాయింపు



రాజన్న ఆలయానికి చేరుకున్న అదనపు ఎస్‌పీఎఫ్ భద్రతా సిబ్బంది

సమ్మక్క-సారలమ్మ, మహా శివరాత్రి జాతరల సందర్భంగా రాజన్న ఆలయానికి అదనపు భద్రతను కేటాయించారు. వనదేవతల దర్శనానికి ముందు రాజన్నకు మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ కాగా, ప్రతి ఆది, సోమ, శుక్రవారాల్లో దాదాపు 50వేల నుంచి లక్షకు పైగా భక్తులు వేములవాడకు వస్తుంటారు. ఈ క్రమంలో ఆలయానికి మరింత భద్రత కల్పించాలని ఎస్పీ అఖిల్‌మహాజన్‌ను ఈవో కృష్ణప్రసాద్ కోరారు. ప్రస్తుతం ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, పది మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వర్తిస్తుండగా, అదనంగా ఒక ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, తొమ్మిది మంది కానిస్టేబుళ్లను కేటాయించారు. వీరితోపాటు 33 మంది హోంగార్డులు కూడా మార్చి 8న నిర్వహించే మహా శివరాత్రి జాతర వరకు విధులు నిర్వర్తించనున్నారు.

– వేములవాడ, జనవరి 2

## కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు



ఎమ్మెల్యే కేటీఆర్‌తో 34వ వార్డు బీఆర్ఎస్ నేతలు

సిరిసిల్ల టౌన్, జనవరి 2: జిల్లా కేంద్రంలోని 34వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండ్లపల్లి పూర్ణచందర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ నాయకులు వెగ్గళం శ్రీనివాస్, ఓరుగంటి విష్ణు, వేముల విశాల్, సింగం శరత్, శ్రీపతి సురేశ్, పులి క్రాంతి తదితరులు ఉన్నారు.

## క్రీడలతోనూ ఉజ్వల భవిష్యత్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్, జనవరి 2: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో క్రీడాకారులకు ప్రత్యేక కోటా ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ సూచించారు. ఈ మేరకు మంగళవారం సిరిసిల్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించారు. సాయంత్రం బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, దేవులపల్లి ప్రభాకర్, నారాయణ పాల్గొన్నారు.

## ఫుట్‌వేర్ షాప్ నిర్వాహకుల కార్యవర్గం

ముస్తాబాద్, జనవరి 2: మండలంలోని ఫుట్‌వేర్ షాప్ నిర్వాహకుల కార్యవర్గాన్ని మండల కేంద్రంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుడ్ల దయాకర్, ఉపాధ్యక్షుడిగా గుంపేటి రాజు, కార్యవర్గ సభ్యులుగా తాజొద్దీన్, నరేశ్, రమేశ్, మల్లేశ్, అన్నపూర్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు.

## ముదిరాజ్ సంఘం కార్యవర్గం

ఎల్లారెడ్డిపేట, జనవరి 2: బొప్పాపూర్‌లో ముదిరాజ్ సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోల దేవరాజు, ఉపాధ్యక్షుడిగా బొమ్మనవేణి వెంకటేశ్, కోశాధికారిగా అల్లె దేవరాజు, బొమ్మనవేణి రవి ఎన్నికయ్యారు.